క్లుప్తంగా

కమిషనర్‌కు సత్కారం



సత్కరిస్తున్న మేయర్ అనిల్ కుమార్

కోల్‌సిటీ: జీహెచ్‌ఎంసీకి బదిలీపై వెళ్తున్న రామగుండం మున్సిపల్ కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్‌ను బుధవారం రామగుండం మేయర్ అనిల్‌కుమార్ సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ సేవలను అభినందించారు. కార్పొరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

జాతరకు ఏర్పాట్లు



సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని నారాయణపూర్ సమ్మక్క–సారలమ్మ జాతర సమీపిస్తుండటంతో ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు జాతర ప్రాంతం చదును చేయడంతో పాటు తాగునీటి సౌకర్యాలు, స్నానాలు చేసేందుకు స్నానాల షవర్లను ఏర్పాటు చేసినట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ మూల హరీశ్‌గౌడ్ తెలిపారు. చలువ పందిర్లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవ కమిటీ డైరెక్టర్లు ఎరవెల్లి రామారావు, పర్శ రాములు, గొడుగుల సతీశ్, వెంకటేశం, సదానందం, సధాకర్, కొమురయ్య ఉన్నారు.

ఆకట్టుకున్న కళాజాత ప్రదర్శన

ఎలిగేడు: మండలంలోని లోకపేటలో కలెక్టర్ ఆదేశాల మేరకు డీపీఆర్వో ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాబృందంతో బుధవారం ప్రభుత్వ పథకాలపై కళాజాత ప్రదర్శన ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సాంస్కృతిక సారథి కళాకారులు జనగామ రాజనర్సు, ఈదునూరి పద్మ, కోండ్ర వెంకన్న గౌడ్, ఇల్లందుల మల్లేశ్‌గౌడ్, దీకొండ శ్రావణ్, జిన్న రమ, సలేంద్ర రాజన్న, కన్నూరి రేణుక, కట్కూరి శ్రీవల్లి, కార్యదర్శి అభిజిత్ పాల్గొన్నారు.

పేద యువతి వివాహానికి చేయూత

జ్యోతినగర్: పేద యువతి వివాహానికి మేమున్నామంటూ శ్రీసీతారామ సేవా సమితి సభ్యులు చేయూత అందించారు. బుధవారం రామగుండం కార్పొరేషన్ ఐదో డివిజన్ నర్రాశాలపల్లెకు చెందిన శ్రీవర్ష వివాహానికి తమవంతుగా నిత్యావసర సరుకులు అందించారు. సభ్యురాలు గోలివాడ చంద్రకళ జన్మదినం సందర్భంగా పెళ్లి కూతురుకు ఆమె చీర అందించారు. మేడి సుభద్ర, అనురాధ, శ్రీనివాస్, చిలుముల రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు సన్మానం



సన్మానిస్తున్న మాజీ వార్డు సభ్యులు

ముత్తారం: పదవీకాలం ముగిసిన సర్పంచ్ తూటి రజితను బుధవారం మాజీ వార్డు సభ్యులు, స్థానికులు సత్కరించారు. కార్యక్రమంలో మాజీ వార్డుసభ్యులు మల్యాల బాలు, దేవేందర్, పెద్ద రాజయ్య, అనుము రామస్వామి, జక్కుల రాజయ్య, రఘు, శ్రీనివాస్, కృష్ణ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న పూర్వ విద్యార్థులు

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ జెడ్పీ హైస్కూల్లో బుధవారం 1987–88 నుంచి 1992–93 వరకు పదో తరతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన నాందీ చారిటబుల్ ట్రస్ట్ నేతృత్వంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. వివిధ గ్రామాలకు చెందిన దాతలు 22 మంది రక్తదానం చేశారు. కరీంనగర్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ దాతల నుంచి రక్తం సేకరించారు. కొల్లూరి కిషన్, బెల్లంకొండ లక్ష్మి రాజిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు హరిప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి ఇద్దరు దివ్యాంగులకు వీల్‌చైర్లు అందజేశారు. శిబిరంలో ఎంఎల్ఎస్ రెడ్డి, మాజీ సర్పంచులు కారుపాకల స్వామి, మాదాసు సతీశ్, పూర్వ విద్యార్థులు, నాందీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, హెచ్ఎం సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా వసంత పంచమి వేడుకలు



పెద్దపల్లిరూరల్: గాయత్రీ పాఠశాలలో..



పాలకుర్తి: యూనివర్సల్ పాఠశాలలో..



రామగుండం: అంగన్‌వాడీ కేంద్రంలో..



కాల్వశ్రీరాంపూర్: జెడ్పీ హైస్కూల్‌లో..



గోదావరిఖనిటౌన్: చిన్నారులకు అక్షరాభ్యాసం



ఎలిగేడు: గాయత్రి పాఠశాలలో..

కాల్వశ్రీరాంపూర్: వసంత పంచమి పర్వదిన వేడుకలు మండలంలోని ఆలయాల్లో బుధవారం వైభవంగా నిర్వహించారు. మండలంలోని మంగాపేట, కాల్వశ్రీరాంపూర్ జెడ్పీ హైస్కూల్లో, శివకేశవాలయంలో జ్ఞానసరస్వతి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.
పెద్దపల్లిరూరల్: వసంతపంచమి వేడుకలు సందర్భంగా పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సీఐ కృష్ణ, డాక్టర్ విజయ, మంజుల, రాజేశ్, రవీందర్ పాల్గొన్నారు. గాయత్రీ పాఠశాల, ట్రినిటి, అరబిందో, కాకతీయ పాఠశాలలో వేడుకలు జరిగాయి.
పాలకుర్తి: మండలంలోని జీడీనగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని యూనివర్సల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సరస్వతి పూజ నిర్వహించారు. చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు.
గోదావరిఖనిటౌన్: స్థానిక కృష్ణవేణి పాఠశాలలో సరస్వతీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నారులకు అక్షరాభ్యాసాన్ని ప్రారంభించారు. స్థానిక జవహర్‌నగర్‌లోని శ్రీసరస్వతి విద్యా మందిర్‌లో అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గాయత్రీమాత యజ్ఞాన్ని నిర్వహించారు.
రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్ మోడల్ అంగన్‌వాడీ కేంద్రంలో వసంత పంచమి వేడుకలు నిర్వహించారు.
ఎలిగేడు: మండలంలోని ధూళికట్టలోని గాయత్రి పాఠశాలలో వసంతపంచమిని పురస్కరించుకుని సరస్వతిదేవికి ప్రత్యేక పూజలు చేశారు. పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.
ఎలిగేడు: మండలంలోని సుల్తాన్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో సరస్వతిమాతకు పూజలు చేశారు.
సుల్తానాబాద్: పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో అక్షరాభ్యాసం చేయించారు.
జూలపల్లి: వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- ఏసీపీ నర్సింహులు



గోదావరిఖని: మాట్లాడుతున్న ఏసీపీ నర్సింహులు

గోదావరిఖని: రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలను పూర్తిస్థాయిలో తగ్గించాలని ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గతంలో రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహించామని, ఈసారి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భద్రత మాసోత్సవాన్ని విజయవంతంగా పూర్తి చేశామన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో గతేడాది జరిగిన ప్రమాదాల్లో 299 మంది మృతి చెందగా, 2023లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 223మంది మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఈసారి రోడ్డు ప్రమాదాలు తగ్గించగలిగామన్నారు. రాబోయే రోజుల్లో రోడ్డు సేఫ్టీ కోసం అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఏసీపీ వెంట ట్రాఫిక్ సీఐ వి.రవి, ఎస్ఐ టి.ఉదయ్‌కిరణ్ ఉన్నారు.

ఆర్టీసీలో అవగాహన

గోదావరిఖనిటౌన్: జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ ఎం.నాగభూషణం ఆధ్వర్యంలో రామగుండం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ భీమ్‌సింగ్ ఆర్టీసీ ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పాటించాలన్నారు. అనంతరం అంతర్గాం పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ ఉదయ్‌కిరణ్ వ్యక్తులు గుండెపోటుకు గురైన సమయంలో సీపీఆర్ చేసే విధానాన్ని వివరించారు. అనంతరం ఉద్యోగులు డిపో నుంచి ప్లకార్డులతో ర్యాలీగా బయలుదేరి ట్రాఫిక్‌రూల్స్ పాటిద్దాం రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం అంటూ నినదించారు. ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ కె.గీతాకృష్ణ, మెకానికల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.సంధ్యారాణి, ఫైనాన్స్ డిప్యూటీ సూపరింటెండెంట్ కె.సదానందం, డిప్యూటీ సూపరింటెండెంట్ పర్సనల్ శంకరయ్య, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ వలీ మహ్మద్, ఎంప్లాయిస్ వెల్ఫేర్ బోర్డు సభ్యులు టికె.స్వామి, ఇందిరాదేవి పాల్గొన్నారు.

రోడ్డు భద్రత వారోత్సవాలు

యైటింక్లయిన్‌కాలనీ: వాహనదారులు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని గోదావరిఖని టూటౌన్ ఎస్సై ఎస్.కె.ఫరీద్ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా బుధవారం టూటౌన్ సీఐ ప్రసాద్‌రావు ఆదేశాల మేరకు యైటింక్లయిన్‌కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ ఏరియాలోని ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై వారి సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు.

అవగాహన అవసరం

పెద్దపల్లిరూరల్: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై కనీస అవగాహన కలిగి ఉండాలని ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ అన్నారు. పెద్దపల్లిలోని ట్రినిటి ఇంజనీరింగ్ కాలేజీలో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎస్సైలు లక్ష్మణ్‌రావు, మల్లేశ్‌తో కలిసి పాల్గొన్నారు. అకడమిక్ డైరెక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ మణిగణేశ్, ఆరిఫ్, వంశీ ఉన్నారు.

మన భద్రత మన చేతుల్లోనే ఉంది

జ్యోతినగర్: మన భద్రత మన చేతుల్లోనే ఉందని రామగుండం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ భీమ్‌సింగ్ అన్నారు. బుధవారం ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్‌లోని జెడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వాహనాలకు సంబంధించిన పూర్తి ధ్రువీకరణ పత్రాలతో డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వాకర్స్‌కు బాండ్‌లను అందించారు. నాంసాని శంకర్, జక్కం సత్యనారాయణ, మేకల మల్లేశం, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరణ

సుల్తానాబాద్: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నీలగిరి దివ్య దర్శన్‌రావు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో శశికళ బుధవారం సిరిసిల్లకు బదిలీ కాగా దివ్య దర్శన్‌రావు బాధ్యతలు చేపట్టారు.
పాలకుర్తి: పాలకుర్తి నూతన ఎంపీడీవోగా మంచిర్యాల జిల్లాకు చెందిన శశికళను నియమిస్తూ జిల్లా ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.
ఎలిగేడు: మండల ఎంపీడీవోగా వై.భాస్కర్‌రావు మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవోను ఎంపీపీ తానిపర్తి స్రవంతి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.
ధర్మారం: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ప్రవీణ్‌కుమార్ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.
జూలపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆర్.వేణుగోపాలరావు బదిలీ కాగా, జగిత్యాల జిల్లా నుంచి బదిలీపై వచ్చిన పద్మజ జూలపల్లి ఎంపీడీవోగా విధుల్లో చేరారు. ఎంపీపీ రమాదేవి ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలిపారు.
రామగిరి: మండల ఎంపీడీవోగా శైలజరాణి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.
ముత్తారం: ఎంపీడీవో లలిత ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో కలికోట శ్రీనివాస్ సిరిసిల్ల జిల్లాకు బదిలీ అయ్యారు.
ఓదెల: ఓదెల ఎంపీడీవోగా తిరుపతి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఎంపీడీవోగా పనిచేసిన సత్తయ్య సిరిసిల్లకు బదిలీ అయ్యారు.

సంక్షిప్త వార్తలు

మంత్రికి కృతజ్ఞతలు

రామగిరి: కల్వచర్ల, లొంకకేసారం ప్రజల సౌకర్యార్థం రెండు గ్రామాలకు సీసీరోడ్లను మంజూరు చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు లొంకకేసారం మాజీ సర్పంచ్ ఎండీ.మంజూర్ కృతజ్ఞతలు తెలిపారు. కల్వచర్ల, లొంకకేసారం గ్రామాల లింక్ రోడ్డుకు రూ.1.75కోట్లు, అలాగే లొంకకేసారం గ్రామంలో అభివృద్ధి పనుల నిమిత్తం రూ.28 లక్షలు మంజూరు చేసిన మంత్రికి గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

ధర్మకర్తల మండలి ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణ

సుల్తానాబాద్: పట్టణంలోని శ్రీవేణుగోపాలస్వామి, పెరిగిద్ద హనుమాన్ ఆలయం పూసాల శ్రీశంభు స్వామి ఆలయాలకు ఐదుగురు ధర్మకర్తల మండలి సభ్యుల నియామకం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్‌రావు తెలిపారు. 20రోజుల్లోగా ధర్మకర్తల మండలి ఏర్పాటు కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గలవారితో పాటు వ్యవస్థాపక కుటుంబ సభ్యులు 20రోజుల్లోగా వరంగల్ డిప్యూటీ కమిషనర్, సహాయ కమిషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ దరఖాస్తులు పంపాల్సిందిగా ప్రకటనలో తెలిపారు.

ర్యాగింగ్‌పై విచారణ జరపాలి

కోల్‌సిటీ: గోదావరిఖనిలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఇటీవల జరిగిన ర్యాగింగ్‌పై అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్ డిమాండ్ చేశాడు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఎప్పటికప్పుడు ర్యాగింగ్ కమిటీతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. కాలేజీపై పూర్తిస్థాయిలో దృష్టిపెట్టాల్సిన అధికారులు, జీజీహెచ్ ఆస్పత్రిలో పెత్తనం చెలాయిస్తున్నారని ఆరోపించారు. దీంతో మెడికల్ కాలేజీలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని, మెడికల్ కాలేజీని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై ఉన్నతాధికారులు వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ట్రస్మా నూతన కమిటీ ఎన్నిక

గోదావరిఖనిటౌన్: ట్రస్మా రామగుండం కార్పొరేషన్ నూతన కమిటీని స్థానిక గాంధీనగర్‌లోని గీతాంజలి పాఠశాలలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అదర్‌సండే సమ్మారావు, ప్రధాన కార్యదర్శిగా కొత్త శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా సూర్యదేవర వెంకటేశ్వరరావు, కోశాధికారిగా బోగ నాగరాజు, జాయింట్ సెక్రటరీగా ఎల్.రవి, కార్యవర్గ సభ్యులుగా ఎండీ.అబ్దుల్ రహమాన్ షకీర్, మధు, గాలి సునీతను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు పరిశీలకులుగా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ ప్రధాన కార్యదర్శి అరుకాల రామచంద్రారెడ్డి వ్యవహరించారు.

భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలి



పూజలు నిర్వహిస్తున్న మనాలీ ఠాకూర్

గోదావరిఖని: రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ సతీమణి మనాలీఠాకూర్ బుధవారం సమ్మక్క–సారలమ్మ గద్దెల వద్ద బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోదావరి తీరంలోని సమ్మక్క జాతర ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. లక్షల మంది భక్తులు రానున్న నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు.

ఆలయ వార్షికోత్సవం

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ ఫర్టిలైజర్‌సిటీ టౌన్‌షిప్‌లోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయం 23వ వార్షికోత్సవం పురస్కరించుకొని బుధవారం ఉదయం మూలవిరాట్‌కు ఆలయ అర్చకులు కర్ని అశోక్‌శర్మ అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ భక్తులకు అన్నదానం చేశారు.

జూలపల్లిలో పోచమ్మ బోనాలు



కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లిలో పెద్దమ్మ తల్లి ఉత్సవాల్లో భాగంగా ముదిరాజ్ కులస్తులు బుధవారం పోచమ్మ బోనాల ఉత్సవం నిర్వహించారు. డప్పుచప్పుల్లతో వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు.

ఉద్యోగులు సమ్మెలో పాల్గొనవద్దు



సమీక్ష సమావేశంలో జీఎంలు, తదితరులు

రామగిరి: కార్మిక సంఘాలు ఈ నెల16న ప్రకటించిన ఒకరోజు దేశ వ్యాప్త టోకెన్ సమ్మెలో ఉద్యోగులు పాల్గొనవద్దని ఏపీఏ, ఆర్జీ–3 ఇన్‌చార్జి జీఎంలు కె.వెంకటేశ్వర్లు, ఎస్.రాధాకృష్ణ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం జీఎం కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ కార్మిక సంఘాల నాయకులతో సమీక్ష నిర్వహించారు. టోకెన్ సమ్మె నోటీసులో తెలియజేసిన డిమాండ్ల పరిష్కారం సింగరేణి యాజమాన్యం పరిధిలో లేదని, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశాలని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని, ప్రస్తుతం ఉన్న బొగ్గు డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా చూడలన్నారు. ప్రతీ ఉద్యోగి విధులకు హాజరు కావాలని, పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్మిక సంఘాలు సహకరించి ఉద్యోగులందరూ విధులకు హాజరయ్యేలా చూడాలని కోరారు. కార్మిక సంఘాల నాయకులు కోట రవీందర్‌రెడ్డి, ఆకుల వెంకన్న, అధికారుల సంఘం అధ్యక్షుడు సీహెచ్.వెంకటరమణ, అధికారులు నాగేశ్వర్‌రావు, చంద్రశేఖర్, రవీందర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

బైక్ షెల్టర్..!



ఈ ఫొటోను చూస్తే బైక్ పార్కింగ్ కోసం షెల్టర్ నిర్మించినట్టు ఉంది కదా. కానీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఈవీఎం ద్వారా ఓటు వినియోగంపై ఓటర్లకు అవగాహన కల్పించేందుకు వ్యాన్లకు అమర్చిన ఫ్లెక్సీలను కలెక్టరేట్ వెనక భాగంలో ఉంచగా కొందరు ఇలా తమ బైక్‌లను పార్కింగ్ చేశారంతే.

– పెద్దపల్లిరూరల్

పిల్లల చదువుకు సాయం అందిస్తాం



బుక్స్ అందిస్తున్న మనాలీ ఠాకూర్

యైటింక్లయిన్‌కాలనీ: వసంత పంచమి సందర్భంగా బుధవారం రామగుండం కార్పొరేషన్ 19వ డివిజన్ న్యూమారేడుపాకలోని శ్రీసరస్వతి అమ్మవారి ఆలయంలో నిర్వహించిన హోమంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలీ ఠాకూర్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు బుక్స్, పెన్నులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల చదువుల విషయంలో ఎలాంటి సాయం కావాలన్నా ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు గుండేటి రాజేశ్, తిరుపతిరెడ్డి, డివిజన్ కార్పొరేటర్ అమృత, ఆలయ చైర్మన్ రామ్‌చంద్రం, రమేశ్ రెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర ప్రతినిధికి కొవ్వొత్తుల నివాళి



నివాళి అర్పిస్తున్న ఏఐఎల్ఆర్ఎస్ఏ ప్రతినిధులు

రామగుండం: ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు ఎంఎన్.ప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కేంద్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం రామగుండం రైల్వేస్టేషన్‌లో అసోసియేషన్ ప్రతినిధులు ఆయన చిత్రపటానికి కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. అసోసియేషన్ రామగుండం బ్రాంచి సెక్రటరీ సీహెచ్.రవి, సంగా భాస్కర్, దాసరి కిరణ్, హరీశ్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ బంద్ కరపత్రాల పంపిణీ

జ్యోతినగర్: 16న జరిగే దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని రామగుండం కార్పొరేషన్ రెండో డివిజన్ ఇందిరమ్మ కాలనీలో సీఐటీయూ ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రచారం చేస్తూ, సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిత్యావసర సరుకుల ధరలను తగ్గిస్తామని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు తగ్గిస్తామనే హామీతో కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ నేడు కేంద్ర ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల జాయింట్ ఫోరం, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరగనున్న దేశవ్యాప్త కార్మిక సమ్మె–గ్రామీణ భారత్ బంద్‌లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.బిక్షపతి, శంకర్, రవీందర్, శ్రీనివాసరెడ్డి, మహిపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

విజేతలకు అభినందన



మెడల్స్‌తో విద్యార్థులు

సుల్తానాబాద్: కరీంనగర్‌లో ఈ నెల 11న జరిగిన ఒకినోవా ఇన్‌స్టిట్యూషన్ ఇంటర్ స్టేట్ కరాటే–2024 చాంపియన్ షిప్ పోటీల్లో విజేతలుగా నిలిచి పతకాలు సాధించిన సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులను కరెస్పాండెంట్ ఫాదర్ తుమ్మ జోసెఫ్ అశోక్ అభినందించారు. శశి, కావ్య, ప్రవస్తి, వర్షిణి, మనీషా, అక్షర, అకీరానందన్ మెడల్స్ సాధించారని తెలిపారు.

ట్రస్మా జిల్లా కార్యవర్గం ఎన్నిక

గోదావరిఖనిటౌన్: ట్రస్మా జిల్లా నూతన కార్యవర్గాన్ని బుధవారం గోదావరిఖని గాంధీనగర్‌లోని గీతాంజలి పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా పరిపాటి అంజిరెడ్డి, అధ్యక్షుడిగా కంది రవీందర్‌రెడ్డి(రామగుండం), ప్రధాన కార్యదర్శిగా చందుపట్ల తిరుపతిరెడ్డి(రామగిరి), ఉపాధ్యక్షుడిగా పి.సీతారామాచారి(రామగుండం), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జైన సురేశ్(ధర్మారం), కోశాధికారిగా మహేందర్(ధర్మారం), జాయింట్ సెక్రటరీగా బి.తిరుపతి(పాలకుర్తి)ని ఎన్నుకున్నారు.

జాతీయ విద్యారత్న అవార్డు గ్రహీతకు సన్మానం

ధర్మారం: జాతీయ విద్యారత్న అవార్డు గ్రహీత ధర్మారం ప్రభుత్వ జూనియర్ కళాశాల హిస్టరీ అధ్యాపకుడు లింగన్నను బుధవారం కళాశాలలో సన్మానించారు. ఈ నెల 11న ఏపీలోని తిరుపతిలో జరిగిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 7వ జాతీయ కాన్ఫరెన్స్‌లో లింగన్నకు జాతీయ విద్యారత్న అవార్డును అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుబ్రహ్మణ్యం అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ అనంతరామకృష్ణ, అధ్యాపకులు శశికిరణ్, సుధాకర్, కరుణాకర్, మహేందర్‌చారి, మామిడిశెట్టి శ్రీనివాస్, రామారావు, భవానీ, దేవేందర్, గీత, కుసుమ, ఆంజనేయులు, తాళ్లపెల్లి సురేందర్, ముక్కెర సంపత్‌కుమార్, మహేంద్రాచారి, రవీంద్రప్రసాద్, సుధాకర్ పాల్గొన్నారు.

ఎస్సైలకు ఆత్మీయ సత్కారం

జూలపల్లి: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించిన వెంకటకృష్ణ బదిలీపై రామగుండం బదిలీ అయ్యారు. కాగా నూతన ఎస్సైగా విధుల్లో చేరిన శ్రీధర్‌ను బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మన్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కంకణాల జ్యోతిబసు సన్మానించరు. మండలంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా ఎస్సైని వెంకటకృష్ణను సన్మానించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పెద్దపల్లి జిల్లా:
9951602934
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
పెద్దపల్లి : కె.తిరుపతి, ACO - 7997958206
పెద్దపల్లి : ఎం.మహేందర్, SR - 9573331940
మంథని : రాజేశ్ - 9676603963
రామగుండం : సర్వర్ - 6281694028
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899